www.ninadam.in

# నినాదం

తెలుగు దిన పత్రిక

నిఖార్సైన జర్నలిజం

EVENING 6 PM

డిజిటల్ ఎడిషన్

శనివారం ఏప్రిల్ 18 2026

ninadam.in



# హర్మూజ్ మళ్లీ మూసివేత...

## ఇరాన్ సంచలన నిర్ణయం

- హర్మూజ్ జలసంధిపై మళ్లీ కఠిన నియంత్రణ విధించిన ఇరాన్
- తెరిచిన రెండు రోజులకే ఆ మార్గాన్ని తిరిగి మూసివేస్తున్నట్లు ప్రకటన
- అమెరికా నేవీ దిగ్బంధనం కొనసాగించడమే కారణమని ఆరోపణ
- తాజా పరిణామాలతో మధ్యప్రాచ్యంలో మళ్లీ ఉద్రిక్తతలు
- ప్రపంచ ఆయిల్ సరఫరాపై ప్రభావం చూపే అవకాశం

**ఢిల్లీ, ఏప్రిల్ 18 (నినాదం) :** అమెరికాతో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. వ్యూహాత్మకమైన హర్మూజ్ జలసంధిని మళ్లీ మూసివేసింది. హర్మూజ్ పై మళ్లీ కఠిన నియంత్రణ విధిస్తున్నట్లు నేడు ఓ ప్రకటనలో తెలిపింది. తమ ఓడరేవులకు వచ్చే నౌకలపై అమెరికా నేవీ దిగ్బంధనాన్ని కొనసాగించడమే ఈ నిర్ణయానికి కారణమని, ఇచ్చిన మాటను అమెరికా ఉల్లంఘించిందని ఇరాన్ ఆరోపించింది. "ఇరాన్ నౌకలకు స్వేచ్ఛా రవాణాను అమెరికా పునరుద్ధరించే 2 లో

బుధవారమే డెడ్‌లైన్..

ఒప్పందం కుదరకుంటే

# మళ్లీ బాంబులే



- డీల్ కుదరకుంటే మళ్లీ బాంబుల దాడులు తప్పవని ట్రంప్ హెచ్చరిక
- యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టీకరణ

**వాషింగ్టన్, ఏప్రిల్ 18 (నినాదం) :** అణు ఒప్పందం విషయంలో అమెరికా 2 లో

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం



- బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి
- ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
- కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
- కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు
- 13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (నినాదం):** మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. 2 లో

## మహిళా రిజర్వేషన్‌లో

# చిత్తశుద్ధి లేదు



**బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం**

**దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం**

- చిత్తశుద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండియా కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (నినాదం):** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి 2 లో

బయ్యారంలో

# గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

- కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్



2 లో




ఓటర్ల జాబితా వివాదం..

# సోనియా గాంధీపై కేసు..

## నేడు ఢిల్లీ కోర్టులో విచారణ

- భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో పేరు చేర్చారన్న ఆరోపణలు
- సోనియా గాంధీపై దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టులో విచారణ
- పిటిషనర్ వాదనలు పూర్తి.. సోనియా తరపు న్యాయవాది వాదనల కొనసాగింపు

2 లో



# దక్షిణాదికి విపక్షాల చారిత్రక ద్రోహం..

- రక్షణ కవచం లాంటి బిల్లును చంపేశారు
- దక్షిణాది ప్రయోజనాలను కాపాడే బిల్లును విపక్షాలు అడ్డుకున్నాయన్న డి సంజయ్

2 లో



మహిళా బిల్లు పేరుతో

# డీలిమిటేషన్ కుట్ర

- డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు
- అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్

2 లో

## తెలంగాణ ఆత్మగౌరవం

# దెబ్బతీసిన తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పట్లు పరిశీలన



**జగిత్యాల, ఏప్రిల్ 18 (నినాదం):** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా 2 లో

# రేవంత్ సభను విజయవంతం చేయాలి

## - శ్రీధర్ బాబు

- మంథని క్యాంప్ కార్యాలయంలో శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం
- కార్యక్రమంలో పాల్గొననున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల



**మంథని ఏప్రిల్ 18 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రైతు భరోసా' నిధుల విడుదల కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయవంతం చేయాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మంథనిలోని తన 2 లో

ఉద్యమం చేసి సాధించిన తెలంగాణను

# తేజస్వీ అవమానించారు

## - పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (నినాదం) :** దశాబ్దాలుగా ఉద్యమం చేసి సాధించుకున్న తెలంగాణను బీజేపీ కర్ణాటక ఎంపీ తేజస్వీ సూర్య అవమానించారని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఆయన అవమానిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు నోరు కూడా మెదపలేదని విమర్శించారు. తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు పార్లమెంట్ రికార్డుల్లో ఉండకూడదని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ బిల్లుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నాన్ని విపక్షాలు అడ్డుకున్నాయని మంత్రి అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో కలపకుంటే కాంగ్రెస్ పార్టీ సహా ఇండియా కూటమి మద్దతిస్తుందని హామీ ఇచ్చారు. కానీ కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా డీలిమిటేషన్‌తో కలిపి మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్ సభలో ప్రవేశపెట్టిందని పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.




తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు ఈసీ కసరత్తు..

# మే నెలలోనే ఎన్నికలు?

- ఓటర్ల జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల జారీ
- మే నెలలోనే పోలింగ్ నిర్వహించేందుకు వేగంగా కసరత్తు
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు గ్రీన్ సిగ్నల్‌తో ముందుకు సాగుతున్న ప్రక్రియ
- అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎన్నికలు

2 లో

## మహిళలకు జరిగిన ద్రోహాన్ని

# ప్రతి ఇంటికీ తీసుకెళతాం

- మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న విపక్షాలపై నిడదవోలులో ఎన్డీఏ నిరసన
- బిల్లును అడ్డుకుని విపక్షాలు జాతికి ద్రోహం చేశాయని మండిపడ్డ చంద్రబాబు
- పార్లమెంట్‌లో జరిగిన పరిణామం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక బ్లాక్ డే అని వ్యాఖ్య
- విపక్షాల ద్రోహాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని, ఇది ఆరంభం మాత్రమేనని హెచ్చరిక
- కుట్ర చేసిన పార్టీలకు డిపాజిట్లు రాకుండా చేయాలని ప్రజలకు పిలుపు

**తూర్పు గోదావరిఏప్రిల్ 18 (నినాదం):** పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు జాతికి ద్రోహం చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో నిన్నటి రోజు ఒక బ్లాక్ డే అని ఆయన అభివర్ణించారు. మహిళా బిల్లును అడ్డుకున్న విపక్షాల వైఖరికి నిరసనగా తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు శనివారం భారీ నిరసన ర్యాలీ చేపట్టాయి. ఈ ర్యాలీ అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడి, విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సుదీర్ఘ కల సాకారం అవుతుందని దేశమంతా ఆశగా ఎదురుచూసింది. కానీ, కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్షాలు తమ సంకుచిత రాజకీయ అజెండా కోసం ఈ చారిత్రక బిల్లును అడ్డుకుని దుర్మార్గానికి పాల్పడ్డాయి. ఎక్కడ స్త్రీలను పూజిస్తారో అక్కడ దేవతలుంటారని నమ్మే సంస్కృతి మనది. కానీ, పార్లమెంటులో అందుకు భిన్నంగా మహిళల ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారు. దశాబ్దాలుగా పోరాడుతున్న మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం క్షమించరాని నేరం" అని చంద్రబాబు మండిపడ్డారు. ఈ బిల్లు ఆమోదం పొంది ఉంటే దక్షిణాదికి, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని ప్రధానమంత్రి, హోంమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని చంద్రబాబు 2 లో





# దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది

- లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు
- ఆ బిల్లును అడ్డుకుని ఏం సాధించారంటూ కాంగ్రెస్ సహా విపక్షాలను ప్రశ్నించిన జగన్
- జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల
- జగన్, బీజేపీ మధ్య రహస్య పొత్తు తేటతెల్లమైందని వెల్లడి
- కేసుల నుంచి రక్షణ పొందేందుకే కేంద్రానికి జగన్ దాసోహమన్నారని వ్యాఖ్యలు
- వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ తూట్లు పొడిచారని తీవ్ర విమర్శ

2 లో

# మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

- బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (నినాదం):** తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్ రావు ఇంటికి వెళ్లిన పోలీసులు గుహ నిర్బంధం చేశారు. లోక్ సభలో శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకుందంటూ రేవంత్ ఇంటి ముట్టడికి బీజేపీ 2 లో

# నినాదం

తెలుగు దిన పత్రిక

నిఖార్సైన జర్నలిజం

EVENING 6 PM

02

డిజిటల్ ఎడిషన్

శనివారం ఏప్రిల్ 18 2026

ninadam.in


## రేవంత్ సభను విజయవంతం చేయాలి

క్యాంప్ కార్యాలయంలో మంథని, రామగిరి, కమాన్‌పూర్, ముత్తారం, పాలకుర్తి మండలాల కాంగ్రెస్ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం కాటారంలో జరగనున్న ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని, ఆయనతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారని వెల్లడించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, దానికి రైతు భరోసా పథకమే నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చేలా చూడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా బాధ్యతలను కేటాయించిన ఆయన, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను, పార్టీ శ్రేణులను కోరారు. కాటారం సభ ద్వారా రైతులకు భరోసా కల్పించడమే కాకుండా, వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను చాటి చెప్పబోతున్నామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

సిద్ధమైంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. మరోవైపు పోలీసులు తనను నిర్బంధించడంపై ఆయన ఆగ్రహించారు. నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టేది లేదని రాంచందర్ రావు హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ వైఖరికి నిరసనగా ఈరోజు దేశ వ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చామన్నారు. పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేశారని, అయినా తమ పార్టీ శ్రేణులు, నాయకులు రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తారని హెచ్చరించారు. దేశంలో ఇంకా రాచరిక పాలన కావాలని కాంగ్రెస్ భావిస్తోందని మండిపడ్డారు. ఒక్క ముస్లిం సమాజానికి మేలు చేసేందుకు ఈ డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. దేశ ప్రజలు, తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు.

## హార్మూజ్ మళ్లీ మూసివేత... ఇరాన్ సంచలన నిర్ణయం

వరకు ఈ పరిస్థితిలో మార్పు ఉండదు. హర్మూజ్ జలసంధి కఠినంగా నియంత్రించబడుతుంది" అని ఇరాన్ సైనిక కమాండ్ తమ అధికారిక టెలివిజన్‌లో స్పష్టం చేసింది. ఇజ్రాయెల్-లెబనాన్ కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత, కేవలం రెండు రోజుల క్రితమే ఇరాన్ ఈ జలసంధిని తెరిచింది. అయితే, ఇరాన్‌తో విస్తృత ఒప్పందం కుదిరే వరకు నేవీ దిగ్బంధనం కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేయడంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. పర్షియన్ గల్ఫ్ నుంచి ఆయిల్ ఎగుమతులకు హర్మూజ్ జలసంధి ప్రధాన మార్గం. ప్రపంచ ఆయిల్ రవాణాలో దాదాపు 20 శాతం ఇక్కడి నుంచే జరుగుతుంది. ఇరాన్ తాజా నిర్ణయంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని, ఇది ప్రపంచ ఆయిల్ ధరలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## దక్షిణాదికి విపక్షాల చారిత్రక ద్రోహం..

నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్రం ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లును విపక్షాలు అడ్డుకోవడాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా తప్పుబట్టారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... కాంగ్రెస్, ఇండియా కూటమిపై నిప్పులు చెరిగారు. బయట 'దక్షిణాది గౌరవం' అంటూ డ్రామాలు ఆడే విపక్షాలు, పార్లమెంటులో మాత్రం ఆ ప్రాంత గొంతు నొక్కేలా వ్యవహరించడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనమని సంజయ్ మండిపడ్డారు.ఏ2026 తర్వాత జరగబోయే పునర్విభజన వల్ల జనాభా నియంత్రణ పాటించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు రాజకీయ ప్రాధాన్యత కోల్పోయే ప్రమాదం ఉందని, దానిని అడ్డుకునేందుకే ప్రధాని మోదీ ఈ 'రక్షణ కవచం' లాంటి బిల్లును తెచ్చారని బండి సంజయ్ వివరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దక్షిణాది సీట్లను 50 శాతం పెంచేందుకు సిద్ధమని స్పష్టమైన హామీ ఇచ్చినా విపక్షాలు స్పందించకపోవడం దారుణమన్నారు. కేవలం రాజకీయ స్వార్థం కోసమే ఈ చారిత్రక సంస్కరణను అడ్డుకుని, దక్షిణాది ప్రజలకు కాంగ్రెస్ తీరని అన్యాయం చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జరగబోయే సీట్ల కోతకు విపక్షాలే బాధ్యత వహించాలని, ఈ ద్రోహాన్ని ప్రజలు క్షమించరని ఆయన హెచ్చరించారు.

## సూర్యాపేట డీఐఈఓగా సులోచన రాణి బాధ్యతలు స్వీకరణ

**సూర్యాపేట అర్బన్, ఏప్రిల్ 18 :**
సూర్యాపేట జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసరుగా బి.సులోచన రాణి శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పని చేస్తున్న డీఐఈఓ భాను నాయక్ నుండి ఆమె బాధ్యతలు స్వీకరించారు. సులోచన రాణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ పదోన్నతిపై సూర్యాపేట డీఐఈఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఆమెను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్, ఆయా సంఘాల నాయకులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ భాను నాయక్, రాజమోహన్, రమణారెడ్డి, యాదయ్య, ఆయా సంఘాల నాయకులు విడిఎస్ ప్రసాద్, డాక్టర్ మద్దిమడుగు సైదులు, గుంటుపల్లి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, వాసు, గురువయ్య, సైదులు, శ్రీధర్, జి.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాసులు, జి.నవీన్ కుమార్, సిహెచ్.కృష్ణ, దశరథ, ప్రతాప్, ఉపేందర్, రవి, జనార్దన్ రెడ్డి, శ్రీను, సతీష్, శ్యామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాటు పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

## తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు ఈసీ కసరత్తు.. మే నెలలోనే ఎన్నికలు?

తెలంగాణలో మరోసారి ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇప్పుడు మండల, జిల్లా ప్రజాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కసరత్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల నిర్వహణపై ఎస్ఈసీ దిశానిర్దేశం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం 2025 జులై 10 నుంచి 2026 ఫిబ్రవరి 5 వరకు సవరించిన ఓటర్ల జాబితా ఆధారంగా ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. నియోజకవర్గాల వారీగా అదనపు ఓటర్లను గుర్తించి, వారిని సంబంధిత గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా వర్గీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ డేటాలో ఏవైనా లోపాలుంటే ఈ నెల 23వ తేదీలోగా నివేదించాలని, ఆ తర్వాత ముసాయిదా జాబితా విడుదల చేసి అభ్యంతరాలను స్వీకరిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేసింది. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. గతంలో 2019 మే నెలలో ఈ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. ప్రజాప్రతినిధుల పదవీకాలం గతేడాది జూన్‌తో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది. వాస్తవానికి గతేడాది సెప్టెంబరులోనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉన్నా, బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నెలకొన్న న్యాయపరమైన చిక్కులతో నిలిచిపోయింది. ఇటీవల హైకోర్టు అనుమతి ఇవ్వడంతో రిజర్వేషన్ల ఖరారు పూర్తి చేసి, ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే, రాష్ట్రంలో పెరిగిన పట్టణీకరణ కారణంగా గతంతో పోలిస్తే స్థానాల సంఖ్యలో మార్పులు చోటుచేసుకున్నాయి. పలు గ్రామ పంచాయతీలు సమీప పురపాలికల్లో విలీనం కావడంతో ఈసారి 44 ఎంపీటీసీ, 4 జడ్పీటీసీ స్థానాలు తగ్గాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 566 జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయని పంచాయతీరాజ్ శాఖ నివేదిక వెల్లడించింది. ఈ ఎన్నికలు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అధికార కాంగ్రెస్ పార్టీ.. ఇదే ఊపును కొనసాగించాలని భావిస్తోంది. మరోవైపు తమ బలాన్ని నిరూపించుకోవాలని బీఆర్ఎస్, బీజేపీలు సైతం వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఓటర్ల జాబితా ఖరారైన వెంటనే బ్యాలెట్ బాక్సుల తయారీ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు వంటి పనులు ప్రారంభం కానున్నాయి.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## బుధవారమే డెడ్‌లైన్.. ఒప్పందం కుదరకుంటే మళ్లీ బాంబులే

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. వచ్చే బుధవారం లోపు ఒప్పందం ఖరారు కాకపోతే ఇరాన్‌పై మళ్లీ బాంబు దాడులు ప్రారంభిస్తామని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, ట్రంప్ వాదనలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అవన్నీ అబద్ధాలని కొట్టిపారేసింది. హమాస్, హిజ్బుల్లా వంటి సంస్థలకు నిధులు ఆపడానికి, అణు కార్యక్రమాన్ని నిరవధికంగా నిలిపివేయడానికి ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని శుద్ధిచేసిన యురేనియం నిల్వలను కూడా అమెరికాకు తరలించడానికి ఒప్పుకుందని ఆయన ప్రకటించారు. ఒప్పందం పూర్తయ్యే వరకు ఇరాన్‌పై నావికాదళ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. అమెరికా అధ్యక్షుడు చెప్పిన ఏడు విషయాలూ అబద్ధాలేనని ఇరాన్ ప్రధాన రాయబారి మొహమ్మద్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. "శుద్ధిచేసిన యురేనియం మాకు ఇరాన్ గడ్డతో సమానం. దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికాకు తరలించే ప్రసక్తే లేదు" అని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న తాత్కాలిక కాల్పుల విరమణ మంగళవారంతో ముగియనుండగా, ట్రంప్ విధించిన బుధవారం గడువుతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తదుపరి చర్చలు పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఓటర్ల జాబితా వివాదం.. సోనియా గాంధీపై కేసు..

**ఢిల్లీ, ఏప్రిల్ 18 (నినాదం) :**
ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని, నిరాధారమని కొట్టిపారేసిన సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందకముందే ఓటర్ల జాబితాలో అక్రమంగా పేరు చేర్చుకున్నారనే ఆరోపణలపై కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీపై దాఖలైన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు శనివారం విచారణ చేపట్టనుంది. ఈ కేసులో ఇప్పటికే పిటిషనర్ తరపు వాదనలు ముగియగా, సోనియా గాంధీ తరపు న్యాయవాది వాదనలు ఇంకా పూర్తి కాలేదు. రౌస్ అవెన్యూ కోర్టులో ఈ కేసుపై మార్చి 30న పాక్షికంగా విచారణ జరిపిన న్యాయస్థానం, తదుపరి విచారణను ఏప్రిల్ 18కి వాయిదా వేసింది. భారత పౌరసత్వం లేని సమయంలో సోనియా గాంధీ పేరు ఓటర్ల జాబితాలో ఎలా చేరిందనే దానిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ జరపాలని కోరుతూ న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశీ పౌరురాలి పేరును ఫోర్జరీ పత్రాలు లేదా మోసపూరిత మార్గాల ద్వారానే ఓటర్ల జాబితాలో చేర్చి ఉంటారని పిటిషనర్ తన వాదనలు వినిపించారు. ఇందుకు ఆధారంగా ఎలక్టోరల్ రోల్స్ సర్టిఫైడ్ కాపీలను కోర్టుకు సమర్పించినట్లు తెలిపారు. అయితే, ఈ ఆరోపణలను సోనియా గాంధీ కొట్టిపారేశారు. ఇవి పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, నిరాధారమైనవని తన సమాధానంలో పేర్కొన్నారు. పౌరసత్వానికి సంబంధించిన అంశాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి, ఎన్నికల జాబితా వివాదాలు ఎన్నికల సంఘం పరిధిలోకి వస్తాయని ఆమె స్పష్టం చేశారు. ఫోర్జరీకి సంబంధించి ఎలాంటి విశ్వసనీయమైన ఆధారాలు సమర్పించలేదని, ఇది న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని వివరించారు. గతంలో మేజిస్ట్రేట్ కోర్టు ఈ ఫిర్యాదును కొట్టివేయగా, పిటిషనర్ రౌస్ అవెన్యూ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు, డిసెంబర్ 9, 2025న సోనియా గాంధీకి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసింది.

# దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది

వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు బట్టబయలైందని, విపక్షం ముసుగులో ఉన్నది ఆర్ఎస్ఎస్ పక్షమేనని తేలిపోయిందని ఆమె ధ్వజమెత్తారు. "దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే జగన్‌కు ముఖ్యమా అని ఆమె ప్రశ్నించారు. పార్లమెంటులో ప్రవేశ పెట్టిన అక్రమ డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు పలికినందుకు జగన్ సిగ్గుపడాలని అన్నారు. తన ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి, కేసుల నుంచి రక్షణ పొందేందుకే జగన్ బీజేపీకి బానిసగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. "కేసుల నుంచి రక్షణ కోసం బానిసగా బ్రతకాలా? బీజేపీ బిల్లులకు గొర్రెలా గుడ్డిగా తలాడించాలా? మోదీ మెప్పుకోసం సొంత కాకిలెక్కలు అల్లాలా?" అని నిలదీశారు. మహానేత వైఎస్ఆర్ సిద్ధాంతాలను, విలువలను జగన్ మంటగలిపారని, దీనిపై ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే బిల్లును విపక్షాలు అడ్డుకుంటే, ఆ బిల్లును అడ్డుకోవడం ద్వారా ఏం సాధించారని జగన్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ దొంగ బిల్లుకు ఓటేసి జగన్ ఏం సాధించారని, కోట్లాది ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను గాయపరిచారని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌కు ముడిపెట్టడం జగన్ అవివేకానికి నిదర్శనమని షర్మిల అన్నారు. మహిళల 33 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ సహా ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ బీజేపీ ప్రభుత్వం దాని అమలును ఆలస్యం చేసేందుకే డీలిమిటేషన్, జనాభా లెక్కలు అనే నిబంధనలు పెట్టిందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లు, నియోజక వర్గాల పునర్విభజనపై తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని తెలిపారు. 2026 జనాభా లెక్కలు, కులగణన పూర్తయ్యాక, ఆ గణాంకాల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు న్యాయం చేస్తూ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాలకే మహిళా రిజర్వేషన్లను వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని వివరించారు. అధికారిక గణాంకాలు లేకుండానే సీట్లు పెంచి దేశాన్ని ఉద్ధరిస్తున్నామని బీజేపీ చెబితే, జగన్ గుడ్డిగా నమ్మడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని షర్మిల అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని, ఈ మూడు పార్టీలూ మోదీ మెప్పుకోసమే పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో నిజమైన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నది తామేనని ఆమె పేర్కొన్నారు.

## మహిళలకు జరిగిన ద్రోహాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళతాం

గుర్తుచేశారు. "సీట్లు 50 శాతం మేర పెరుగుతాయని, ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదే స్థాయిలో సీట్లు పెరిగేవని స్పష్టంగా చెప్పారు. అయినప్పటికీ, ఉత్తరాదికి, దక్షిణాదికి అన్యాయం జరుగుతుందంటూ లేనిపోని సాకులు చెప్పి, మెజారిటీ సభ్యుల మద్దతు రాకుండా కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుట్రపూరితంగా అడ్డుకున్నాయి. ఆడబిడ్డలంటే విపక్షాలకు ఇంత చులకనా?" అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో మాట్లాడానని, ఎన్డీఏ పక్షాలతో పాటు ఇతర పార్టీలు కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు. 2017లోనే టీడీపీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం బిల్లు కూడా తీసుకురాలేకపోయిందని విమర్శించారు. 2029 నుంచి మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలనే సదుద్దేశంతో సవరణ బిల్లు తీసుకువస్తే, దానిని నీరుగార్చడం శోచనీయమ న్నారు. "నిన్న జరిగిన ఈ విద్రోహాన్ని ప్రతి ఇంటికి తీసుకెళతాం. ఇవాళ చేపట్టిన నిరసన కేవలం ఆరంభం మాత్రమే. జనాభాలో 50 శాతంగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో సమర్థవంతంగా రాణిస్తున్నారు. అలాంటి వారు చట్టసభల్లోకి వస్తే సమాజానికి న్యాయం జరుగుతుంది. ఆడబిడ్డలు పైకి వస్తే చూడలేని ఈర్ష్యతోనే బిల్లును అడ్డుకున్నారు. ఈ ద్రోహానికి పాల్పడిన పార్టీలకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు బుద్ధి చెప్పాలి. ఈ వ్యవహారంపై ప్రతి ఒక్కరినీ చైతన్యపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 18 (నినాదం) :**
కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం వివరించారు. పాత వాహనాల స్క్రాప్‌ను రీసైక్లింగ్ చేసే పరిశ్రమను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీ బ్యాటరీల తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌ను కాలుష్యం లేని నగరంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో బిజీబిజీగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామితో సమావేశమయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. హైడ్రోజన్ టెక్నాలజీతో గ్రీన్ స్టీల్ క్లస్టర్ ఏర్పాటుకు ప్రతిపాదన చేశారు. పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక విజన్ డాక్యుమెంట్‌ను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా ఈవీ బ్యాటరీ తయారీ కేంద్రం ఏర్పాటుకు విన్నవించారు. ఆటో, రక్షణ రంగాల ఉత్పత్తులు, రోబోటిక్స్ తయారీకి ప్రత్యేక పార్కుల కోసం ప్రతిపాదించారు ముఖ్యమంత్రి. 2034 నాటికి హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కేంద్రం సహకారం కోరారు. ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా జాతీయ స్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కుమార స్వామికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అలాగే వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ఓడించినందుకు ప్రియాంకకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వెనుక ఉన్న అసలు విషయాలను ప్రియాంక గాంధీ బయటపెట్టారని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ ప్రజల తరపున రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ధన్యవాదాలు తెలియజేశారు. 'దక్షిణాది రాష్ట్రాలను ఏకీకృతం చేయడంలో నా కృషిని ప్రియాంక గాంధీ అభినందించారు' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.


## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

**చెన్నై, ఏప్రిల్ 18 (నినాదం) :**
మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298–230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
శనివారం ఏప్రిల్ 18 2026
ninadam.in




## అది ఆటవిక చర్య..
# భార్గవ్ రెడ్డిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం

- వైసీపీ మాజీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌పై హైకోర్టు ఆగ్రహం
- నిందితులపై దర్యాప్తు చేసి శిక్షపడేలా చూడాలని పోలీసులకు ఆదేశం

**అమరావతి, ఏప్రిల్ 18 (నినాదం):** వైసీపీ సోషల్ మీడియా మాజీ ఇన్‌చార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి వ్యవహారంలో ఏపీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మంత్రుల కుటుంబ సభ్యుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడాన్ని 'ఆనాగరిక, ఆటవిక ప్రవర్తన'గా అభివర్ణించింది. ఇతరుల గౌరవ ప్రతిష్ఠలను కించపరిచే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేసింది. తనపై జారీ చేసిన లుక్‌అవుట్ సర్క్యులర్ (ఎల్‌ఓసీ)ను రద్దు చేయాలని కోరుతూ భార్గవ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయస్థానం పిటిషనర్ తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. వాక్ స్వాతంత్ర్యం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు కూడా కొన్ని పరిమితులు ఉంటాయని ధర్మాసనం గుర్తు చేసింది. ఈ కేసులో పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి, నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. అదే సమయంలో దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని భార్గవ్ రెడ్డిని ఆదేశించింది. అవసరమైనప్పుడు విచారణకు హాజరవుతానని అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. ఈ షరతులకు లోబడి భార్గవ్ రెడ్డిపై ఉన్న ఎల్‌ఓసీని రీకాల్ చేయాలని అన్నమయ్య జిల్లా ఎస్పీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తమకు అభ్యర్థన అందిన వెంటనే ఎల్‌ఓసీని రద్దు చేయాలని ఇమిగ్రేషన్ అధికారులను కూడా ఆదేశిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.

## అంబటి రాంబాబు నిరాహారదీక్ష..
# ఎవరినీ వదిలిపెట్టను అంటూ వార్నింగ్

- ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు దీక్ష
- తన ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోలేదని నిరసన
- ఇద్దరు సీఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్



**అమరావతి, ఏప్రిల్ 18 (నినాదం):** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు నిరాహార దీక్ష చేపట్టారు. తన ఇల్లు, కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా, నిందితులను అరెస్ట్ చేయాలనే డిమాండ్‌తో అంబటి నేడు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దీక్షకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై, పోలీసు వ్యవస్థపై నిప్పులు చెరిగారు. "చంద్రబాబును దూషించాననే సాకుతో నన్ను అరెస్ట్ చేసి 18 రోజులు జైల్లో ఉంచారు.. మరి నా ఇంటిపై దాడి చేసి కార్లు, ఫర్నీచర్ ధ్వంసం చేసిన వారిని కనీసం 18 నిమిషాలైనా లోపల వేశారా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ దాడి అంతా పోలీసుల కళ్లముందే జరిగిందని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు సీఐలను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ దాడి వెనుక నారా లోకేశ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ల హస్తం ఉందని అంబటి ఆరోపించారు. గుంటూరులో ఇళ్లపై దాడులు చేసే సంస్కృతిని పెమ్మసాని తీసుకొచ్చారని విమర్శించారు. తనను అరెస్ట్ చేసిన సమయంలో నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో 'కస్టోడియల్ టార్చర్'కు గురిచేసే ప్రయత్నం జరిగిందని, ఆ గాయాలు ఇంకా మానలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "నన్ను భయపెట్టాలనుకోవడం మీ పొరపాటే.. ప్రాణాలకు తెగించైనా న్యాయపోరాటం చేస్తాను. ఎవరినీ వదిలిపెట్టను" అని హెచ్చరించారు. ఈ దీక్షకు ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, వైసీపీ నేతలు నూరి ఫాతిమా, డైమండ్ బాబు తదితరులు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.

# రోడ్డు ప్రమాదంలో నాసిక్ వివాదాస్పద గురువు అశోక్ కారత్ సన్నిహితుడి మృతి

- ముంబై-నాగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర ప్రమాదం
- ప్రమాద తీవ్రతకు తుక్కుతుక్కుగా మారిన కారు
- అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక అంచనా



**ముంబయి ఏప్రిల్ 18 (నినాదం) :** మహారాష్ట్రలోని సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. రేప్, మోసం వంటి తీవ్రమైన ఆరోపణలతో జైల్లో ఉన్న నాసిక్‌కు చెందిన వివాదాస్పద గురువు అశోక్ కారత్ కు అత్యంత సన్నిహితుడైన జితేంద్ర షెల్కే (55), అతడి భార్య అనురాధ షెల్కే (50) ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. వారి కుమారుడు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జితేంద్ర షెల్కే తన కుటుంబంతో కలిసి ఛత్రపతి సంభాజీనగర్ నుంచి థానేకు కారులో బయలుదేరారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో అహిల్యానగర్ జిల్లా పరిధిలోని ధోత్రే గ్రామం సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఆగి ఉన్న కంటైనర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. స్థానికులు వెంటనే స్పందించి ముగ్గురినీ సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే జితేంద్ర, అనురాధ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. జైలులో ఉన్న అశోక్ కారత్ స్థాపించిన శివనికా ట్రస్ట్‌కు జితేంద్ర షెల్కే వైస్ ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్నారు. కారత్ కు వ్యాపార భాగస్వామిగా, అత్యంత సన్నిహిత వ్యక్తిగా ఆయనకు పేరుంది. ఈ నేపథ్యంలో జరిగిన ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై కోపర్‌గావ్ పోలీస్ స్టేషన్‌లో యాక్సిడెంటల్ డెత్ కేసు నమోదు చేశారు. అహిల్యానగర్ జిల్లా ఎస్పీ సోమనాథ్ ఘర్గే మాట్లాడుతూ, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను కనుగొనడానికి ఆర్‌టీఓ, ఆటోమొబైల్ నిపుణులతో క్రాష్ అనాలిసిస్ నిర్వహిస్తామని తెలిపారు. ఇది కేవలం ప్రమాదమా లేక దీని వెనుక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో లోతుగా దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# మీ స్థాయికి దిగజారలేను
## ప్రకాశ్ రాజ్‌కు నాగబాబు కౌంటర్

- పవన్ కల్యాణ్‌పై ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చిన నాగబాబు
- తల్లి అంత్యక్రియల్లో ఆమె నమ్మకాన్ని గౌరవించారని గుర్తు చేసిన వైనం
- నాస్తికత్వం అంటే హేతుబద్ధమైన ఆలోచన కానీ, విశ్వాసాలను గేలిచేయడం కాదని స్పష్టీకరణ
- హిందూమతం నాస్తికత్వాన్ని కూడా గౌరవిస్తుందని నాగబాబు వ్యాఖ్య
- మీతో వాదనకు దిగడం అంటే స్థాయిని తగ్గించుకోవడమేనని ఘాటుగా స్పందించిన నాగబాబు



**అమరావతి, ఏప్రిల్ 18 (నినాదం):** ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్‌పై జనసేన ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ నాగబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రకాశ్ రాజ్ చేసిన వ్యాఖ్యలకు నాగబాబు ఘాటుగా బదులిచ్చారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘమైన, సూటి వ్యాఖ్యలు చేశారు. "మిమ్మల్ని మీరు క్రిస్టియన్ నాస్తికులు అని చెప్పుకుంటారు. మీ తల్లి అంత్యక్రియల సమయంలో ఆమె నమ్మకాన్ని గౌరవించారు. ఒక కొడుకుగా మీ బాధ్యతను మేం గౌరవిస్తున్నాం. అదే స్ఫూర్తితో కోట్లాది మంది నమ్మకాలను కూడా మీరు గౌరవించాలి" అని నాగబాబు హితవు పలికారు. నాస్తికత్వం అంటే దేవుళ్లను, విశ్వాసాలను గేలిచేయడం కాదని, అదొక హేతుబద్ధమైన ఆలోచనా విధానమని స్పష్టం చేశారు. "నాస్తిక తత్వాన్ని సైతం స్వీకరించే ఏకైక మతం హిందూమతం. అలాంటి గొప్ప సంప్రదాయాన్ని తోసిపుచ్చడం హేతుబద్ధం కాదు, అది అగౌరవపరచడమే అవుతుంది. ఇవే మాటలు మీరు వేరే దేశాల్లో అని ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చేది" అని నాగబాబు అన్నారు. "ఇది మీపై నా సూటి వ్యాఖ్య. భవిష్యత్తులో మీలాంటి గౌరవం మరిచి ప్రవర్తించే వారితో నేను వాదనలకు దిగను" అని తేల్చి చెప్పారు. లోక్ సభలో మహిళా రిజర్వేషన్ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన నేపథ్యంలో, ప్రధాని మోదీ మెప్పు పొందేందుకు ప్రజలకు అబద్ధాలు చెప్పడం మానుకోవాలని పవన్ కల్యాణ్ ను ఉద్దేశించి ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే నాగబాబు ఈ మేరకు స్పందించారు.

## కాంగ్రెస్‌కు ఉద్యోగుల ఉసురు తప్పదు

- ఉద్యోగుల జీతభత్యాలు సకాలంలో ఇవ్వడం లేదు
- పెన్షనర్లకు సకాలంలో అందని బకాయిలు
- ఐదు డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయి
- ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత జి దేవీ ప్రసాద్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 (నినాదం):** తెలంగాణలో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బందులపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉసురు తగులుతుందని ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత , జి దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు,ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని,సీపీఎస్ రద్దుపై ఇప్పటి వరకు కమిటీ వేయలేదని విమర్శించారు.ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు ఏమయ్యాయని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు 86 మంది చనిపోయారని,రిటైర్డ్ ఉద్యోగులకు చావు పరిష్కారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ. 14 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుకు హైకోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు కోటి 20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల్లో ఆంధ్రా పెత్తనం నడుస్తోందని, ఎక్సైజ్ శాఖలో కమిషనర్ వేధింపులు తట్టుకోలేక తెలంగాణ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేశారని వెల్లడించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య సోదర బంధం ఉందని, బీజేపీ రాజకీయంతోనే మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లు ఆగిపోయింది డీలిమిటేషన్, మహిళా బిల్లును లింక్ చేశారని ఆరోపించారు. టీజీపీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా మహిళా బిల్లును కాంగ్రెస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల అమలు కావడం బీజేపీకి ఇష్టం లేదని అన్నారు. ఉపాధ్యాయ సంఘం మాజీ నాయకులు భుజంగ రావు తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# రూ.16 కోట్ల ఇంజెక్షన్ తో పునర్జన్మ...
## చిన్నారి పునర్విక ప్రాణాలు కాపాడిన మంత్రి నారా లోకేష్

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక
- రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గం
- ప్రజల సాయంతో రూ.10 కోట్లు, మిగిలిన మొత్తానికి లోకేష్ హామీ
- ఇంజెక్షన్‌ను విదేశాల నుంచి తెప్పించిన మంత్రి
- లోకేష్ సమక్షంలో చిన్నారికి జీన్ థెరపీ ఇంజెక్షన్ ఇచ్చిన వైద్యులు
- ప్రాణం నిలిపిన లోకేష్‌కు, దాతలకు కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు






**హైదరాబాద్, ఏప్రిల్ 18 (నినాదం) :** లక్షల హృదయాల ప్రార్థనలు ఓవైపు, మంత్రి నారా లోకేశ్ కృషి మరోవైపు... అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్విక ప్రాణాన్ని నిలబెట్టాయి. కొన్ని నెలలుగా 'సేవ్ పునర్విక' అంటూ సామాజిక మాధ్యమాల్లో సాగిన మానవతా ఉద్యమానికి సార్థకత లభించింది. ఆ పసిమొగ్గకు ప్రాణం నిలిచింది. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్‌ఎంఏ టైప్-1) వ్యాధితో ప్రాణాలతో పోరాడుతున్న ఏడాది చిన్నారి పునర్వికకు మంత్రి నారా లోకేష్ రూపంలో అందిన ఆపన్నహస్తం, పునర్జన్మను ప్రసాదించింది. మాటలతో చెప్పలేని ఆవేదన నుంచి ఆనందభాష్పాలు రాల్చే క్షణాలకు ఈ కథ నిలువుటద్దం. అన్నగా అండగా నిలుస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, రూ.16 కోట్ల విలువైన జీవన సంజీవనిని అందించి, ఆ చిట్టి చెల్లెలి చిరునవ్వును కాపాడారు లోకేష్.


హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో మంత్రి లోకేష్ సమక్షంలోనే వైద్యులు శనివారం ఉదయం ఆ ఇంజెక్షన్ ను పునర్వికకు అందించారు. ఈ ఘట్టంతో కొన్ని నెలలుగా సాగిన "సేవ్ పునర్విక" ఉద్యమం విజయవంతంగా ఫలించింది. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగళ సురేష్ కుమార్, పుష్పావతి దంపతుల కుమార్తె పునర్విక. క్షవరం వృత్తి చేసుకుని జీవనం సాగించే సురేష్ కుమార్ కుటుంబానికి, తమ కుమార్తెకు ప్రాణాంతక వ్యాధి సోకిందని తెలియడంతో మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. పుట్టిన ఆరు నెలలైనా చిన్నారిలో కదలికలు లేకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు, హైదరాబాద్ రెయిన్‌బో ఆసుపత్రిని ఆశ్రయించారు. అక్కడ వైద్యులు పునర్వికకు స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ సోకినట్టు నిర్ధారించారు. ఈ వ్యాధికి అమెరికా నుంచి తెప్పించే రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ ఒక్కటే మార్గమని తేల్చిచెప్పారు. దీంతో కన్నీరుమున్నీరైన ఆ తల్లిదండ్రులు, తమ కుమార్తెను కాపాడుకోవడానికి దాతల సహాయం కోరుతూ ఈ ఏడాది జనవరిలో సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించారు. "సేవ్ పునర్విక" పేరుతో సాగిన ఈ ప్రచారానికి లక్షలాది హృదయాలు స్పందించాయి. ఫిబ్రవరి నాటికి సుమారు రూ.10 కోట్ల విరాళాలు సమకూరాయి. అయినా, ఇంకా భారీ మొత్తంలో డబ్బు అవసరం కావడంతో, తల్లిదండ్రులు ఎక్స్ ద్వారా మంత్రి నారా లోకేష్‌ను సాయం కోరారు. వారి విజ్ఞప్తికి తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్, చిన్నారి బాధ్యతను తాను తీసుకుంటానని, చికిత్సకు అవసరమైన పూర్తి సాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, కేవలం ఆర్థిక సహాయం ప్రకటించడమే కాకుండా, చికిత్స ప్రక్రియను మొదటి నుంచి చివరి వరకు అన్నీతానై పర్యవేక్షించారు. రూ.16 కోట్ల ఇంజెక్షన్‌ను అమెరికా నుంచి హైదరాబాద్‌కు వేగంగా రప్పించేందుకు తన సిబ్బంది ద్వారా నిరంతరం సమన్వయం చేశారు. ఔషధ తయారీ సంస్థ నోవార్టిస్, రెయిన్‌బో ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులతో మాట్లాడి ప్రక్రియను వేగవంతం చేశారు. ప్రభుత్వ ధృవపత్రాలు, చెల్లింపులు, రవాణా వంటి అన్ని అడ్డంకులను తొలగించి, ఇంజెక్షన్ సకాలంలో అందేలా చూశారు. చిన్నారికి ఇంజెక్షన్ ఇస్తున్న సమయంలో ఆసుపత్రిలోనే ఉన్న లోకేష్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏడుస్తున్న పునర్వికను ఎత్తుకుని లాలించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. తమ కుమార్తెకు జన్మనిచ్చింది తామైతే, పునర్జన్మ ప్రసాదించింది మంత్రి లోకేష్, దాతలని పునర్విక తల్లిదండ్రులు భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ చేసిన సహాయాన్ని జీవితాంతం మరువలేమని, భవిష్యత్తులోనూ అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. వైద్యులు, దాతలు, ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ వారు శిరస్సు వంచి నమస్కారాలు తెలియజేశారు.

# మధ్యప్రదేశ్‌లో భారీ చోరీ.. దోపిడీ దొంగలను పట్టుకునేందుకు ముమ్మరంగా వేట



**సింగ్రౌలీ, ఏప్రిల్ 18 (నినాదం) :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో భారీ చోరీ జరిగింది. సింగ్రౌలీ జిల్లా బైదాన్ పట్టణంలోని వింధ్యానగర్ ఏరియా లోగల బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్రాంచ్‌లో దోపిడీ దొంగలు చొరబడి నగదుతోపాటు లాకర్‌లలోని బంగారం, వెండి ఎత్తుకెళ్లారు. రూ.15 కోట్ల విలువైన బంగారం, రూ.35 లక్షల నగదు, వెండితో వారు పరారైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం ఐదుగురు దుండగులు బ్యాంకులో చొరబడి బ్యాంకు సిబ్బందిని, వినియోగదారులను తుపాకులతో బెదిరించి బంధించారు. అనంతరం కేవలం 20 నిమిషాల్లోనే బంగారం, వెండి, నగదుతో ఉడాయించారు. మొదట ఇద్దరు దొంగలు కస్టమర్లలా నటిస్తూ.. బ్యాంకులోకి ప్రవేశించారు. వారు తుపాకులు తీసి సిబ్బందని, కస్టమర్లను బెదిరిస్తుండగా.. మరో ముగ్గురు దొంగలు బ్యాంకులో చొరబడ్డారు. సిబ్బంది, కస్టమర్లు అందరూ తమ మొబైల్స్ ఒకేదగ్గర పెట్టాలని ఆదేశించారు. అందుకు కొందరు నిరాకరించడంతో గాల్లోకి కాల్పులు జరిపి బెదిరించారు. అందరి ఫోన్‌లు తీసుకున్న తర్వాత కస్టమర్లను, సిబ్బంది గోడవైపు ముఖాలు చేసి కూర్చోవాలని ఆదేశించారు. కదిలినా, మాట్లాడినా చంపేస్తామని బెదిరించారు. ఆ సమయంలో తనకు దగ్గు రావడంతో దగ్గానని, అయితే 'దగ్గితే చంపేస్తాం' అని దొంగలు వార్నింగ్ ఇచ్చారని ఓ కస్టమర్ చెప్పారు. దోపిడీ సమయంలో ఒక దొంగ బ్యాంకు గేటు దగ్గర నిలబడగా, మరో ఇద్దరు బ్యాంకులోపల కస్టమర్లకు తుపాకీ గురిపెట్టి నిలబడ్డారు. మరో ఇద్దరు బ్యాంక్ మేనేజర్ దగ్గరికి వెళ్లి లాకర్ల తాళాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు ఆమె నిరాకరించడంతో చెంపపై కొట్టి తాళాలు లాక్కున్నారు. భారీ విలువైన నగలు, నగదుతో ఉడాయించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ సాయంతో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి మధ్యప్రదేశ్‌తోపాటు దాని చుట్టుపక్కల రాష్ట్రాల్లో కూడా దోపిడీ దొంగల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

## జూబ్లీహిల్స్ ప్రమాదం కేసు
# నాలుగేళ్ల తర్వాత పోలీసులకు చిక్కిన రాహిల్



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (నినాదం) :** జూబ్లీహిల్స్‌లో నాలుగేళ్ల క్రితం సంచలనం సృష్టించిన రోడ్డు ప్రమాదం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్ అమీర్ ఎట్టకేలకు పోలీసులకు లొంగిపోయాడు. హైకోర్టు ఆదేశాల మేరకు గురువారం జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట హాజరయ్యాడు. 2022 మార్చిలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45పై వేగంగా వచ్చిన థార్ జీప్ పాదచారులపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో రెండు నెలల పసికందు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు మహిళలు గాయపడ్డారు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ప్రమాదం జరిగిన వెంటనే, కారును తాను నడుపుతున్నానంటూ సయ్యద్ అఫ్నాన్ అనే వ్యక్తి పోలీసులకు లొంగిపోయాడు. అయితే, పోలీసులు లోతుగా దర్యాప్తు చేసి, సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా అసలు నిజం బయటపడింది. ప్రమాద సమయంలో కారు స్టీరింగ్ వద్ద రాహిల్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అప్పటి నుంచి పరారీలో ఉన్న రాహిల్, పోలీసులకు చిక్కకుండా దుబాయ్‌కు పారిపోయాడు. గతంలో ప్రజాభవన్ వద్ద బారికేడ్లను ఢీకొట్టిన మరో కేసులో కూడా రాహిల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఆ ఘటనలోనూ మరొకరిని డ్రైవర్‌గా చూపించే ప్రయత్నం జరగడంతో పోలీసులు 2022 నాటి జూబ్లీహిల్స్ కేసు ఫైళ్లను తిరిగి తెరిచారు. తాజాగా హైకోర్టు ఆదేశాలతో రాహిల్ లొంగిపోవడంతో ఈ కేసు దర్యాప్తు మళ్లీ వేగవంతం కానుంది.

# నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
EVENING 6 PM
04
డిజిటల్ ఎడిషన్
శనివారం ఏప్రిల్ 18 2026
ninadam.in






## తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి అల్పాహార విందు

- హాజరైన సీఎం రేవంత్ సహా పలువురు నేతలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18 (నినాదం) :** తెలుగు రాష్ట్రాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి స్టాలిన్ కృతజ్ఞతలు..
# బీజేపీ కుట్రను భగ్నం చేశామన్న సీఎం

- ప్రతిపక్షాల ఐక్యతపై సీఎం స్టాలిన్ ప్రశంసల వర్షం
- ఇది 'ఇండియా' కూటమి చారిత్రక విజయమన్న స్టాలిన్
- బీజేపీకి మరిన్ని పరాజయాలు రుచిచూపించాలని పిలుపు





**చెన్నై ఏప్రిల్ 18 (నినాదం) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లును లోక్‌సభలో అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు ప్రదర్శించిన అసాధారణ ఐక్యతపై తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది 'ఇండియా' కూటమి సాధించిన చారిత్రక విజయమని అభివర్ణించారు. ముఖ్యంగా, పార్లమెంటులో ఈ అంశంపై గట్టిగా గళం విప్పిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఆయన పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్టాలిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. "కేవలం రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని ఉత్తర, దక్షిణ రాష్ట్రాలుగా విడదీసేందుకు బీజేపీ పన్నిన కుట్రను 'ఇండియా' కూటమి సమష్టిగా భగ్నం చేసింది. ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఏకపక్షంగా తెచ్చిన ఈ బిల్లును వ్యతిరేకించిన మిత్రపక్షాలన్నింటికీ నా అభినందనలు" అని ఆయన పేర్కొన్నారు. ఈ పోరాటంలో కీలక పాత్ర పోషించిన రాహుల్ గాంధీతో పాటు సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కేరళ సీఎం పినరయి విజయన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు జాతీయ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ విజయం ఒక ఆరంభం మాత్రమే. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి ఇదే ఐక్యతను కొనసాగించాలి. రాబోయే రోజుల్లో బీజేపీకి మరిన్ని పరాజయాలు తప్పవు" అని స్టాలిన్ తన ప్రకటనలో ధీమా వ్యక్తం చేశారు.

## సీఎం చంద్రబాబుకు పెళ్లి పత్రిక అందించిన బెల్లంకొండ శ్రీనివాస్

- త్వరలో పెళ్లి పీటలెక్కనున్న హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్
- ఈనెల 29న తిరుమలలో కావ్యారెడ్డితో ఏడడుగులు
- కుటుంబంతో కలిసి సీఎంను కలిసిన బెల్లంకొండ ఫ్యామిలీ

**అమరావతి, ఏప్రిల్ 18 (నినాదం):** టాలీవుడ్ యాక్షన్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తన వివాహానికి హాజరు కావాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును కుటుంబ సమేతంగా కలిసి ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కావ్యారెడ్డితో సాయి శ్రీనివాస్ వివాహం జరగనుంది. ఈనెల 29న తిరుమల పుణ్యక్షేత్రంలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య వీరి పెళ్లి వేడుక జరగనుంది. అనంతరం మే 1వ తేదీన హైదరాబాద్‌లో సినీ, రాజకీయ ప్రముఖుల కోసం ఘనంగా వెడ్డింగ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాస్ తన తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేశ్, తల్లి, సోదరుడు గణేశ్‌తో కలిసి సీఎం చంద్రబాబును, మంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు.. బెల్లంకొండ శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. 'అల్లుడు శీను' చిత్రంతో హీరోగా అరంగేట్రం చేసిన సాయి శ్రీనివాస్, మాస్ యాక్షన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆయన 'హైందవ', 'టైసన్ నాయుడు' వంటి సినిమాలతో బిజీగా ఉన్నారు.

# రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్..

- జగిత్యాల సభను అడ్డుకోవడానికే సీఎం మేడిగడ్డ పర్యటన
- కేసీఆర్ సభ అంటే రేవంత్ రెడ్డికి వణుకు పుడుతుంది
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
- మేడడిగడ్డ బారేజ్ ను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 18(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలు కోల్పోతున్న నమ్మకాన్ని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బారేజీని శనివారం టిఆర్ఎస్ నాయకుల బృందం సందర్శించింది. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు బారేజీ కలియతిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మేడిగడ్డ ప్రాజెక్టు పర్యటన వెనుక ఉన్న ఆంతర్యం ఎంటో ప్రజలకు తెలపాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద అనేక ఆరోపణలు చేసిన గద్దె ను ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు సంవత్సరాల్లో లేని ప్రేమ ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి కేసీఆర్ మీటింగ్ అంటే వెన్నులో వణుకు పడుతుందని, గతంలో కూడా కేసీఆర్ నల్గొండ మీటింగ్ పెడితే భయంతో ఆ రోజు రేవంత్ రెడ్డి మీటింగ్ పెట్టిందని విమర్శించారు. ఇప్పుడు సీఎం మేడిగడ్డ రివ్యూ పేరిట కేసీఆర్ జగిత్యాల సభ విజయవంతం కావోద్దు అనే దురుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. బృహత్తర ఉద్దేశంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద కుట్ర చేసి కేసీఆర్ బధనం చెయ్యాలనే ఇన్ని రోజులు కాలయాపన చేసారని మాజీ మంత్రి అన్నారు. మేడిగడ్డ నుండి నీటిని నిల్వ చేయకుండా కిందకు పంపింది కాంగ్రెస్ నాయకుల ఇసుక రవాణా గురించి అని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎాూ్రా శ్రీరాం ప్రాజెక్ట్ కు మహారాష్ట్ర నుండి చుక్క నీరు రాకుండా మహారాష్ట్రలో అక్రమంగా 10 ప్రాజెక్టులు కడితే తెలంగాణ ఎడారిగా మారింది నిజం కాదా అని నిలదీశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణను అన్నపూర్ణ గా మార్చిన ఘనత కేసీఆర్ దే అన్నారు. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ కుంగతే రెండు రోజులు చీఱూా వచ్చి హడావుడి చేసిందని, కుంగిపోయిన మేడిగడ్డ పిల్లర్ పనులు తామే స్వయంగా స్వంత ఖర్చులతో పూర్తి చేస్తామని యల్ & టీ కంపెనీ ముందుకు వస్తే ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే తెలంగాణలో ఎగిరేది బిఆర్ఎస్ జండానే అని దయాకర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తాటికొండ రాజయ్య, మాజీ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పుట్ట మధు, గండ్ర వెంకటరమణ రెడ్డి, ఆరురి రమేష్, దాసరి మనోహర్ రెడ్డి , శంకర్ నాయక్, మాజీ ఎంపి మాలోత్ కవిత, మాజీ జెడ్పి ఛైర్మన్లు గండ్ర జ్యోతి, జక్కు శ్రీ హర్షిణి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త..
# పెరిగిన కరవు భత్యం

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 2 శాతం డీఏ పెంపు
- ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- 8వ వేతన సంఘం ఏర్పాటు చేయాలని ఉద్యోగ సంఘాల ఒత్తిడి
- కనీస మూల వేతనం రూ.69,000కు పెంచాలని డిమాండ్
- ఈ పెంపుతో మొత్తం డీఏ దాదాపు 60 శాతానికి చేరిక

**ఢిల్లీ, ఏప్రిల్ 18 (నినాదం) :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నేడు సమావేశమైన కేంద్ర కేబినెట్, ఉద్యోగుల కరవు భత్యం (డీఏ)ను 2 శాతం పెంచేందుకు ఆమోదం తెలిపింది. ఈ పెంపుతో ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల భత్యం పెరగనుంది. సాధారణంగా ఫిబ్రవరి లేదా మార్చిలో రావాల్సిన ఈ ప్రకటన ఈ ఏడాది ఆలస్యమైంది. వినియోగదారుల ధరల సూచీ (CPI-IW) ఆధారంగా గత 12 నెలల సగటు ద్రవ్యోల్బణాన్ని అనుసరించి డీఏ పెంపును లెక్కిస్తారు. తాజా పెంపుతో మొత్తం డీఏ 60 శాతానికి చేరినట్లయింది. బ్యాంక్‌బజార్ సీఈఓ అధిల్ శెట్టి మాట్లాడుతూ.. "డీఏ సవరణలు ఒక నిర్దిష్ట ఫార్ములా ప్రకారం జరుగుతాయి. 2016లో 2 శాతంగా ఉన్న డీఏ, గత దశాబ్ద కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని ప్రతిబింబిస్తూ ఇప్పుడు దాదాపు 60 శాతానికి చేరింది" అని వివరించారు. అయితే, ఈ స్వల్ప డీఏ పెంపు కన్నా 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటుపైనే ఉద్యోగ సంఘాలు ఎక్కువగా దృష్టి సారించాయి. వేతనాలు, పెన్షన్లు, సేవా నిబంధనలను సమగ్రంగా సవరించాలని వారు బలంగా కోరుతున్నారు. నేషనల్ కౌన్సిల్-జాయింట్ కన్సల్టేటివ్ మెషినరీ (NC-JCM) ఏప్రిల్ 14న ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండంలో తమ డిమాండ్లను స్పష్టంగా పేర్కొంది. కనీస మూల వేతనాన్ని రూ.69,000కు పెంచాలని, ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను 3.83గా నిర్ణయించాలని ఉద్యోగ సంఘాలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నాయి. అలాగే, డీఏ 25 శాతానికి చేరినప్పుడల్లా దానిని మూల వేతనంలో విలీనం చేసే పాత విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నాయి. ఈ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరిస్తే, దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం చేకూరనుంది. ఈ నేపథ్యంలో 2 శాతం డీఏ పెంపు తాత్కాలిక ఊరట మాత్రమేనని, 8వ వేతన సంఘం ఏర్పాటుపైనే తమ ఆశలు పెట్టుకున్నామని ఉద్యోగ సంఘాల నేతలు చెబుతున్నారు.

# సినిమా వేరు.. రాజకీయం వేరు

### విజయ్ పొలిటికల్ ఎంట్రీపై ప్రకాశ్ రాజ్ ఘాటు విమర్శలు

- నటుడికి విజిల్ కొట్టొచ్చు కానీ రాష్ట్రాన్ని అప్పగించలేమన్న ప్రకాశ్ రాజ్
- భాషకు, ప్రజలకు సమస్య వచ్చినప్పుడు ఎక్కడున్నారని విజయ్‌ను ప్రశ్నించిన నటుడు
- తమిళనాడులో ద్రావిడ, బానిస, సినిమా మోడళ్ల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని వ్యాఖ్య



**చెన్నై ఏప్రిల్ 18 (నినాదం) :** తమిళ స్టార్ హీరో విజయ్ రాజకీయ రంగ ప్రవేశంపై ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ ఘాటు విమర్శలు చేశారు. నటుడి సినిమా చూసి విజిల్స్ వేయొచ్చని, కానీ రాష్ట్రాన్ని మాత్రం వారికి అప్పగించలేమని పేర్కొన్నారు. దిండుక్కల్ జిల్లా పళనిలో డీఎంకే కూటమిలోని సీపీఎం అభ్యర్థి ఎన్. పాండికి మద్దతుగా గురువారం రాత్రి జరిగిన ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ రాజ్ మాట్లాడుతూ.. "సినిమాలో ఒకే పాటలో డాక్టర్, ఇంజినీర్, ముఖ్యమంత్రి అయిపోవచ్చు. కానీ వాస్తవంలో తమిళనాడుకు భాష, ప్రజలు, ఆత్మగౌరవం విషయంలో సమస్యలు వచ్చినప్పుడు మీరెక్కడ ఉన్నారు?" అని విజయ్‌ను ఉద్దేశించి సూటిగా ప్రశ్నించారు. అభిమానులు ఎండలో నిలబడి, కటౌట్లు కట్టి చూపించిన ప్రేమను రాజకీయ ప్రవేశానికి వాడుకోవడం సరికాదన్నారు. "సినిమా వేరు, రాజకీయం వేరు. ఆ ప్రేమ వేరు, ఈ బాధ్యత వేరు" అని ఆయన తేల్చిచెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నవి ద్రావిడ మోడల్, బానిస మోడల్, సినిమా మోడల్ మధ్య ఎన్నికలని ప్రకాశ్ రాజ్ అభివర్ణించారు. ద్రావిడ మోడల్ విద్యను, భాషను కాపాడితే.. బానిస మోడల్ రాష్ట్ర గౌరవాన్ని ప్రధాని మోదీ పాదాల వద్ద తాకట్టు పెడుతోందని ఆరోపించారు. కాగా, ప్రకాశ్ రాజ్, విజయ్ కలిసి 'గిల్లి', 'వారిసు' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించారు. 'గిల్లి' సినిమాలో విజయ్‌ను 'చెల్లం' అని ప్రకాశ్ రాజ్ పిలవడం ఇప్పటికీ ఎంతో పాప్యులర్. గతంలో విజయ్ రాజకీయ ప్రవేశంపై శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశ్ రాజ్, ఇప్పుడు రాజకీయంగా భిన్నమైన గళం వినిపించడం గమనార్హం. వివాదాల్లో చిక్కుకుని విడుదలకు నోచుకోని విజయ్ తాజా సినిమా జననాయగన్ లోనూ ప్రకాశ్ రాజ్ నటించారు.

# స్నేహితుడి గెలుపు కోసం.. తమిళనాట జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రచారం..

- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో జేసీ ప్రభాకర్ రెడ్డి
- మిత్రుడు, కాంగ్రెస్ అభ్యర్థి మునిరత్నం కోసం ప్రచారం
- జేసీ, మునిరత్నం గతంలో ట్రావెల్స్ వ్యాపార భాగస్వాములు

**చెన్నై ఏప్రిల్ 18 (నినాదం) :** తమిళనాడులో ఎన్నికల వేడి తారస్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తమిళ రాజకీయాల్లో ప్రత్యక్షమయ్యారు. తన చిరకాల మిత్రుడు, శోలింగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఏఎం మునిరత్నం తరఫున ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. స్నేహితుడి గెలుపు కోసం తనవంతు ప్రయత్నం చేస్తూ, ఎన్నికల ప్రచార సభలను పర్యవేక్షించారు.దజేసీ ప్రభాకర్ రెడ్డికి, మునిరత్నంకు మధ్య చాలా కాలంగా స్నేహం ఉంది. వీరిద్దరూ గతంలో ట్రావెల్స్ వ్యాపారంలో భాగస్వాములుగా కూడా ఉన్నారు. ఈ స్నేహంతోనే శోలింగర్ వెళ్లిన జేసీ, మునిరత్నం ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులతో కూడా సమావేశమై ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



**ఎవరీ మునిరత్నం?**


ఏఎం మునిరత్నం కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్నారు. ఆయన 1989, 1991, 1996, 2021 ఎన్నికల్లో శోలింగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. మధ్యలో కొన్నిసార్లు ఓటమి చవిచూసినా, నియోజకవర్గంలో బలమైన నేతగా పేరుంది. ప్రస్తుతం మరోసారి కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచారు. ప్రచారానికి కొద్ది రోజులు మాత్రమే సమయం ఉండటంతో మిత్రుడి గెలుపు కోసం జేసీ తన వంతు సహకారం అందిస్తున్నారు. తమిళనాడులో ఈ నెల 23న పోలింగ్ జరగనుంది.

# నాసిక్ బాబాను కాపాడేందుకే టీసీఎస్ కేసు..

### నిందితురాలి కుటుంబం సంచలన ఆరోపణ

- పరారీలో ఉన్న నిదా ఖాన్ గర్భవతి అని చెబుతున్న తల్లిదండ్రులు
- తమ అంతర్గత ఛానెళ్లలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్న టీసీఎస్
- కేసుపై అంతర్గత విచారణకు ప్యానెల్ ఏర్పాటు.. నిందితుల సస్పెన్షన్
- నిదా ఖాన్ హెచ్ఆర్ మేనేజర్ కాదని, ప్రాసెస్ అసోసియేట్ మాత్రమేనన్న కంపెనీ



**ఢిల్లీ, ఏప్రిల్ 18 (నినాదం) :** టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ యూనిట్‌లో లైంగిక వేధింపులు, బలవంతపు మతమార్పిడుల కేసు సంచలనం సృష్టిస్తుండగా, ఈ కేసులో ఓ కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. నాసిక్‌కు చెందిన దొంగ బాబా అశోక్ ఖరత్‌ను అత్యాచారం ఆరోపణల నుంచి కాపాడేందుకే తమ కుమార్తెపై రాజకీయ ప్రేరేపితమైన, తప్పుడు కేసు బనాయించారని ఈ కేసులో నిందితురాలిగా ఉన్న నిదా ఖాన్ తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు చేశారు. నిదా ఖాన్ తండ్రి మీడియాతో మాట్లాడుతూ తన కుమార్తెపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవమని, ఆమెను ఒక కుట్రలో భాగంగా లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. నిదా గర్భవతి అని, ప్రస్తుతం భివాండీలో తన అత్తగారి ఇంట్లో ఉందని, ఈ ఆరోపణలతో కుటుంబం తీవ్ర ఆందోళన చెందుతోందని వారు తెలిపారు. తన కుమార్తె ఎవరినీ మతం మారమని అడగలేదని, ఇతర మతాల దేవుళ్లపై ఎన్నడూ అనుచిత వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. మరోవైపు, నాసిక్ పోలీసులు నిదా ఖాన్ భర్తను అదుపులోకి తీసుకుని ఆమె ఆచూకీపై విచారిస్తున్నారు.

**అంతర్గత విచారణకు టీసీఎస్ ఆదేశం**

ఈ ఆరోపణలపై టీసీఎస్ శుక్రవారం స్పందించింది. తమ ఎథిక్స్ లేదా పోష్ (లైంగిక వేధింపుల నిరోధక) ఛానెళ్ల ద్వారా తమకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ప్రాథమిక సమీక్షలో తేలిందని తెలిపింది. ఈ కేసుపై అంతర్గత విచారణకు కంపెనీ బోర్డులోని స్వతంత్ర డైరెక్టర్ కేకీ మిస్త్రీ నేతృత్వంలో ఒక పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. కేసుతో సంబంధం ఉన్న ఉద్యోగులందరినీ సస్పెండ్ చేశామని, పోలీసుల దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని స్పష్టం చేసింది. నిదా ఖాన్ తమ కంపెనీలో హెచ్ఆర్ మేనేజర్ కాదని, కేవలం ప్రాసెస్ అసోసియేట్‌గా మాత్రమే పనిచేస్తోందని టీసీఎస్ స్పష్టం చేసింది. ఈ ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగించేవని టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ వ్యాఖ్యానించారు. ఈ కేసులో ఇప్పటివరకు 9 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. పోలీసులు ఇప్పటికే ఏడుగురు పురుషులు, ఒక మహిళను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న నిదా ఖాన్ కోసం గాలిస్తున్నారు.

## మోనాలిసా కేసులో బిగ్ ట్విస్ట్.. అరెస్ట్ చేయొద్దంటూ కోర్టు ఆదేశం



**ఢిల్లీ, ఏప్రిల్ 18 (నినాదం) :** కుంభమేళా స్టార్‌గా సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా భోంస్లే వివాహ వివాదం మరింత సంక్లిష్టంగా మారింది. ఈ కేసులో మోనాలిసాను అరెస్ట్ చేయవద్దని కోర్టు ఆదేశాలు ఉన్నాయని కొచ్చి నగర పోలీసులు స్పష్టం చేశారు. మరోవైపు మధ్యప్రదేశ్ పోలీసులు ఆమె ఆచూకీ కోసం కేరళలో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. మోనాలిసాను అరెస్ట్ చేయరాదన్న కోర్టు ఉత్తర్వుల విషయాన్ని మధ్యప్రదేశ్ పోలీసులకు అధికారికంగా తెలియజేశామని కొచ్చి పోలీస్ కమిషనర్ కార్యాలయ అధికారులు తెలిపారు. ప్రస్తుతం అంతర్రాష్ట్ర దర్యాప్తులో భాగంగా అవసరమైన సహకారం మాత్రమే అందిస్తున్నామని చెప్పారు. మోనాలిసా పోలీసు రక్షణ కోరినప్పటికీ, దానిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మధ్యప్రదేశ్ పోలీసు బృందం కొచ్చిలోనే ఉండి పలుచోట్ల గాలిస్తున్నా ఆమె ఆచూకీ లభించలేదు. ఆమెను అదుపులోకి తీసుకోవడం కంటే ముందుగా వాంగ్మూలం నమోదు చేసుకోవడమే తమ లక్ష్యమని అధికారులు చెబుతున్నారు. వివాహం జరిగే నాటికి మోనాలిసా వయసు 16 సంవత్సరాల 2 నెలలు మాత్రమేనని, పెళ్లి కోసం నకిలీ జనన ధృవీకరణ పత్రం ఉపయోగించారని జాతీయ గిరిజన కమిషన్ (ఎన్‌సీఎస్‌టీ) నిర్ధారించడంతో ఈ కేసు తీవ్రరూపం దాల్చింది. మధ్యప్రదేశ్‌లోని ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా పుట్టిన తేదీ 2009 డిసెంబర్ 30గా తేలింది. ఈ ఆధారాలతో ఆమె భర్త ఫర్మాన్ ఖాన్‌పై మధ్యప్రదేశ్ పోలీసులు కిడ్నాప్ కేసుతో పాటు పోక్సో చట్టం కింద కూడా కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారం తీవ్రత దృష్ట్యా కేరళ, మధ్యప్రదేశ్ డీజీపీలు ఢిల్లీలో తమ ఎదుట హాజరు కావాలని జాతీయ కమిషన్ ఆదేశించింది. చట్టపరమైన, అధికార పరిధికి సంబంధించిన అంశాలు ముడిపడి ఉండటంతో ఈ కేసు దర్యాప్తు క్లిష్టంగా మారింది.